
# క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్.

## నారా రామ్మూర్తి నాయుడు స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా నామకరణం.











తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 15. తిరుపతి జిల్లా చంద్రగిరిలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందు క్రీడా ప్రాంగాణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు హాకీ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం నారా రామ్మూర్తినాయుడు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియాన్ని మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ తో కలిసి బ్యాడ్మింటన్ ఆడి సందడి చేశారు. చిన్నారులతో టేబుల్ టెన్నీస్, హాకీ ఆడారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం ఆయన పేరిట రూ.3.17 కోట్లు వెచ్చించి ఈ క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. జాతీయస్థాయిలో క్రీడలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈ కేంద్రాన్ని నిర్మించారు. సీఎం చంద్రబాబు గారు విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో క్రీడా వికాస కేంద్రాన్ని 2017లో మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోవడంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుని క్రీడా వికాస కేంద్రాన్ని తీర్చిదిద్దారు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, క్యారమ్స్, టేబుల్ టెన్నీస్, స్కిప్పింగ్, చెస్, జిమ్, యోగా వంటి క్రీడా సదుపాయాలు, అవుట్ డోర్ లో వాలీబాల్, కబడ్డీ, కోకో, బాల్ బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు హాకీ క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకుతెచ్చారు. ఈ క్రీడా వికాస కేంద్రం చంద్రగిరి పరిసర ప్రాంతాల క్రీడాకారులకు శిక్షణ, అభివృద్ధికి వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణ, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ శ్రీపతి బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, దండు పూజ, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతం -- జనక్షేత్రం

### జువ్వలదిన్నె పర్యటనలో జగన్మోహన్ రెడ్డికి మత్స్యకారుల నీరాజనాలు

### రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల సొత్తు

### బోట్ల మాయంలో బీద సోదరులు, ప్రభుత్వ పెద్దలే దొంగలు

### మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి





కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 15 నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం జువలదిన్నె తీర ప్రాంతం జనక్షేత్రంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె పర్యటనలో మత్స్యకారులు జగన్మోహన్ రెడ్డికి నీరాజనాలు పలికారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించిన జగనన్నను చూసేందుకు బారులు తీరారు. జగన్మోహన్ రెడ్డి హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు, ఇతర నాయకులు జగన్మోహన్ రెడ్డికి పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను సందర్శించి స్థానిక మత్స్యకార యువతతో మాట్లాడారు. తదుపరి సభా ప్రాంగణం కు చేరుకుని మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమ కష్ట నష్టాలను తెలుపుకున్నారు. ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ లో కొంత భాగాన్ని ప్రైవేట్ సంస్థకు అప్పగించడం, ప్రాణాలు తెగించి పట్టుకున్న బోట్లను దొంగతనంగా మాయం చేయడం, తమ జీవనోపాధి దయనీయ పరిస్థితులు, బాధలు, పడుతున్న కష్టాలను జగన్మోహన్ రెడ్డికి విన్నవించుకున్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పది ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల సొత్తు, హక్కు అని, మత్స్యకారుల జీవనోపాధి, అభివృద్ధి, సంక్షేమానికి ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని రాష్ట్రంలో రూ. 16 వేల కోట్లతో4 పోర్టులు, రూ. 3800 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు,రూ. 150 కోట్లతో ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు అంటే దాదాపుగా 20వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో వాటికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను రూ. 300 కోట్ల నిధులతో 70 ఎకరాల స్థలంలో నిర్మించామన్నారు. 2024 మార్చి 12న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను వర్చువల్ గా ప్రారంభించటం, అలాగే ఆగస్టులో ప్రధాని మోడీ వర్చువల్ గా ప్రారంభించి జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. అయితే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఫిషింగ్ హార్బర్ ను మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదో తెలపాలన్నారు. చంద్రబాబు నాయుడు కి మత్స్యకారులకు మంచి చేయడం ఎలాగ చేతకాదు, చెడు చేయడం మాత్రం తెలుసన్నారు. చంద్రబాబు మత్స్యకారుల కడుపు కొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బ కొట్టేందుకు ఫిషింగ్ హార్బర్ లో కొంత స్థలాన్ని సాగర్ డిఫెన్స్ కంపెనీకి అప్పగించడం ఎంతటి దుర్మార్గమైన చర్యో అర్థమవుతుందన్నారు. కళ్ళు తెరిచి మూసేలోపు మూడు సంవత్సరాల గడుస్తాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రైవేట్ సంస్థను ఇక్కడి నుంచి తరిమికొడతామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. అలాగే ఇక్కడ స్థానిక మత్స్యకారులు తమిళనాడుకు చెందిన కరైకల్ బోట్లను ప్రాణాలకు తెగించి పట్టుకున్నారని అన్నారు. ఆ బోట్లను సీజ్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇక్కడ ఉంచడం జరిగింది అన్నారు. అయితే మార్చి 12న జువ్వలదిన్నెకు నారా లోకేష్ రావడం, మార్చి 16న ఈ బోట్లు మాయం కావడంలో ప్రభుత్వం పాత్ర ఎంత ఉందో అర్థం అవుతుంది అన్నారు. బోట్ల తరలింపులో కాల్ డేటా ఆధారంగా బీద సోదరులు, ప్రభుత్వ పెద్దలే దొంగలని అన్నారు. ఎఫ్ఐఆర్ చేసి సీజ్ చేసిన బోట్లు మాయం కావడంపై ఇంతవరకు ఏ ఒక్కరిని అరెస్టు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బీద సోదరులు, అధికారులు, ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే లాలూచీపడి బోట్లను దొంగతనంగా తరలించాలని, దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులందరికి తాము అండగా ఉంటామని అన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బ కొట్టే ప్రయత్నాలను తిప్పి కొట్టేందుకు మత్స్యకారుల తరపున పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే మత్స్యకారులను సొంత బోట్ల యజమానులుగా మారుస్తామని, వారికి కార్పొరేషన్లు అందిస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జిలు ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు.

పెన్ పవర్ రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో మదర్ థెరిసా విద్యార్థుల విజయం



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 15, బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో గంగవరం మండలం లోని మదర్ థెరిసా ఇంటర్ కళాశాల విద్యార్థులు టౌన్ టాపర్స్ గా గొప్ప విజయం సాధించారని కళాశాల కరెస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు అర్షియా వెయ్యి మార్కులకు గాను 989మార్కులతోటాపర్గా నిలిచారన్నారు. బైపీసీ గ్రూపులో వహీదా సారా 984,కీర్తన 983,ఎమ్ఈసి గ్రూపులో గీత 976, సిఈసిలో ఆర్ఎమ్డి హాసిన్ టాపర్గా నిలిచారని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ టౌన్ టాపర్లుగా 466 మార్కులతో శ్వేతా మరియు పూజిత నిలిచారు. బైపీసీలో అస్మాక్ నౌషాద్ 455, సిఈసిలో చరణ్ 490,ఎమ్ఈసిలో లోకేశ్వరి 492 మార్కులతో టాపర్స్ గా నిలిచారని ఆయన అన్నారు. ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు,అందుకు కారకులైన అధ్యాపకులకు కరస్పాండెంట్ రవీంద్రబాబు,చైర్మన్ సునీల్,డైరెక్టర్ రాజేంద్రరెడ్డి,ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి అభినందించారు.

# పరీక్షాఫలితాల్లో ముందున్న మధు,శ్రీవాణి ఇంటర్ విద్యార్థులు



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 15, 2026 మార్చిలో జరిగిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలల్లో గంగవరం మండలంలోని మధు,శ్రీవాణి విద్యార్థులు పలమనేరు పట్టణంలో మొదటి స్థానాన్ని సాధించి అదేవిధంగా రాష్ట్రస్థాయిలో మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల చైర్మన్ కే.కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు కే సానియా వెయ్యి మార్కులకు 987,ఆరిఫా 984, రిజ్వాన 983,రెడ్డి సుజాత 982,యశశ్రీ 981, సుమంత్ 975,బైపిసి గ్రూపు నందు సమీరా 987, సాజియా 980, ఎమ్ఈసీ గ్రూపు నందు కవిత 977, కాజల్ 968,సిఇసి గ్రూప్ నందు ప్రీతి 977, ఫాతిమా 970 మార్కులు సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు 470 మార్కులకు బుష్రా అంజు 465,గాయత్రి 464,సోమిత 460, ఆలీషా 460,బాలాజీ 450,బైపీసీ గ్రూపు నందు 455మార్కులకు అల్ఫియా 451,బిఎఫ్ రీదా ఐమాన్ 450,సిఈసి గ్రూప్ నందు 500 మార్కులకు రోషిని 491,టీ.ఎస్.అక్సా 489,ఎస్ మదీహా సుల్తానా 483, ఎంఇసి గ్రూపు నందు మధు వర్షిత 460 మార్కులు సాధించారు. ఈ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో 900మందికి పైగా 70 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరంలో 400 పైగా 95 మంది విద్యార్థులు విజయం సాధించారు. ఇంతటి విజయానికి కారకులైనటువంటి విద్యార్థులను, తల్లిదండ్రులను,అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సిపి శ్రీవాణి ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల విజయకేతనం



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 15, ఇంటర్మీడియట్ ఫలితాల్లో గంగవరం మండలం లోని ఎస్వీ జూనియర్ కళాశాల విజయకేతనం ఎగురవేసింది. 2025-26 విద్యాసంవత్సరంలో కళాశాలను ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే పలమనేరు పట్టణానికి సమీపంలో ఉన్న ఈ కళాశాల అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు 400 పైన 63 మంది విద్యార్థులు సాధించటం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు. ఇందులో సిఈసి.గ్రూప్ నందు 5వందల మార్కులకు శ్రీగీత 486,ఇమ్రాన్ భాష 486,ఎంపీసీ గ్రూపు నందు 470మార్కులకు జోష్ణ 460,భరత్ 451 అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయాలకు కారకులైన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ ఇంటి మనోహర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హర్ష,శివశంకర్,రమణ, కే.సి.రెడ్డి,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో ఎపిఆర్ఇఐఎస్ ప్రభంజనం

అమరావతి:పెన్ పవర్, ఏప్రిల్ 15, ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (ఎపిఆర్ఇఐఎస్) ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి 94.36 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించిందని సంస్థ వెల్లడించింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి ఎ కృష్ణమోహన్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ విడుదల చేసిన 2026 ఫలితాల్లో ఎపిఆర్ఇఐఎస్ ఆధ్వర్యంలోని 10 జూనియర్ కళాశాలల నుంచి రెండో సంవత్సరం పరీక్షలకు హాజరైన 993 మంది విద్యార్థుల్లో 937 మంది ఉత్తీర్ణులై ఈ ఘనత సాధించారన్నారు. ఎంపిసి విభాగంలో అన్నమయ్య జిల్లా గ్యారంపల్లి ఎపిఆర్ జూనియర్ కళాశాలకు చెందిన ఎస్ మనోజ్ కుమార్, కర్నూలు జిల్లా బనవాసి కళాశాలకు చెందిన ఎస్ దీపిక వెయ్యి మార్కులకు 988 మార్కులు సాధించారని వెల్లడించారు. బైపిసి గ్రూప్లో విజయనగరం జిల్లా తాటిపూడి కళాశాలకు చెందిన సిహెచ్ పావని, కర్నూలు జిల్లా బనవాసి కళాశాలకు చెందిన పి అలీహా సుల్తానా 989 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. ఎంఇసి గ్రూప్లో కర్నూలు జిల్లా బనవాసి కళాశాలకు చెందిన కె హేమంతి, బి మౌల్య 977 మార్కులు సాధించగా, సిఇసి గ్రూప్లో శ్రీ సత్యసాయి జిల్లా కొడిగేనహల్లి కళాశాలకు చెందిన కె కార్తిక్ 970 మార్కులు సాధించారన్నారు.

